జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు

ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మంగళవారం బుద్ధాం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి, వైద్యం కోసం వచ్చిన వారికి సురక్ష కిట్లను అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించి, ఆహార పదార్థాలు రుచి చూశారు. గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల గ్రామాలలో వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బుద్ధాంలో రూ.8కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీటీసీ గొర్ల కమల, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దారు కేశవనారాయణరావు, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు,నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంతోనే రాష్ట్ర భవిష్యత్ సుభిక్షం

రేపల్లె రూరల్: ప్రజల ఆరోగ్యంతోనే రాష్ట్ర భవిష్యత్తు సుభిక్షంగా ఉంటుందన్న ఆలోచనతో పేదలకు మెరుగైన వైద్య అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని అయోవా బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా ఆరోగ్యం కాంక్షించి ఇంటింటి సర్వే చేపట్టి, అనారోగ్య సమస్యలను తెలుసుకుని మెడికల్ క్యాంప్‌ల ద్వారా నిష్ణాతులైన వైద్య బృందంతో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎంపీ మోపిదేవి అన్నారు. తొలుత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఆయన.. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. వైద్యులు 1,120 మందికి వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్లు అద్దేపల్లి వెంకట స్వామి, ఆకురాతి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఈపూరులంకలో వైద్య పరీక్షలకు బారులు తీరిన ప్రజలు


రేపల్లెలో బీపీ పరీక్ష చేయించుకుంటున్న ఎంపీ మోపిదేవి

పోతుమర్రులో..

పోతుమర్రు(వేమూరు): పోతుమర్రు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 363 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట సురేష్ తెలిపారు. రోగులకు మందులకు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగులకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచిపూడి మైనా, డాక్టర్లు వెంకట లక్ష్మీ, కోటేశ్వరి, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం

కొల్లూరు : మండలంలోని ఈపూరులంకలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 402 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి రమణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచి మేకతోటి శ్రీకాంత్, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, వైద్యులు ఎస్. సుష్మ, బి. రాజ్‌కుమార్, వి. కావ్యతేజ, మౌనిక, పావని, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

ఓలేరులో..

ఓలేరు(భట్టిప్రోలు): ఓలేరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సీహెచ్ రామలక్ష్మి, కృపా సుమతి, సీహెచ్ భువనా, శ్యామ్ ప్రసాద్, ఆప్తమాలజిస్ట్ అరుణరాణి పాల్గొని వైద్య సేవలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో నీలం దేవరాజు, తహసీల్దారు డి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, ఈవోపీఆర్డీ టి. ఉషారాణి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఎంపీటీసీ నీలా సాంబమ్మ, రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు మేరుగ రంగారావు, యార్లగడ్డ రజనీకాంత్, పరుచూరి వేణు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే మెరుగైన వైద్యసేవలు

నగరం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలు తీసుకురావడం జరుగుతుందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. మండలంలోని అల్లపర్రు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

అడవుల దీవిలో జగనన్న సురక్ష సర్వే..

నిజాంపట్నం: ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కూచినపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ మురళీ తెలిపారు. మండలంలోని అడవులదీవి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ ఈ నెల 16న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఏడు రకాల పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

మంతెనవారిపాలెం(పిట్టలవానిపాలెం): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మంతెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, కో-ఆప్షన్ సభ్యుడు మణిరాజ్ కిరణ్, ఎంపీడీవో మారుతీ శేషమాంబ, డీఎల్‌డీవో సీహెచ్ సువార్త, సర్పంచ్‌లు మాధవరావు, అరుణకుమారి, దేవేంద్రరాజు, దోమా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గడపకు వైద్యం ఆరోగ్య సురక్ష లక్ష్యం

బాపట్ల: ప్రతి గడపకు వైద్యం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మంగళవారం పిన్నిబోయినవారిపాలెం, పట్టణంలోని విశ్వబ్రాహ్మణుల కాలనీలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, జెడ్పీటీసీ పిన్నిబోయిన ఎస్తేరురాణి, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, వైఎస్సార్ సీపీ పట్టణ, మండలాధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుళ్లపల్లిలో..

చెరుకుపల్లి: మండలంలోని గుళ్లపల్లి సచివాలయ పరిధిలో శ్రీ నూకాలమ్మ దేవస్థాన ప్రాంగణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అధికారులతో కలసి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్ను కోటేశ్వరరావు ప్రారంభించారు. నిపుణులైన వైద్యులతో పాటు కావూరు పీహెచ్‌సీ వైద్యులు 520 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు, జగనన్న కిట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనిటీ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ చెన్ను శివమ్మ, జెడ్పీటీసీ మరివాడ వెంకట పావని, తహసీల్దారు కె.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి.శ్రీనివారావు, వైద్యులు డాక్టర్ ఎన్, రవిప్రకాష్, డాక్టర్ సాలేహా జుబేర్, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


బుద్ధాం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి


ఓలేరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామలక్ష్మి


అడవులదీవిలో పరీక్షలు నిర్వహిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ మురళి


గుళ్లపల్లిలో సురక్ష కిట్ల పంపిణీ

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు అందజేత

కర్లపాలెం: యాజలి గ్రామానికి చెందిన టి.అబ్రహం(55) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా నగదు రూ.10వేలను సర్పంచ్ భానుప్రసాద్ మంగళవారం అందజేశారు. మిగతా నగదు రూ.90 వేలు త్వరలో కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఎంపీటీసీ నవనీతం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

చదలవాడ(వేమూరు): వరి పంటలో నాము, ఎర్రనల్లి నివారణకు రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల జిల్లా వనరుల కేంద్రం అగ్రికల్చరల్ అధికారి ఆర్.విజయబాబు అన్నారు. మండలంలోని చదలవాడ, కుచ్చెళ్లపాడు గ్రామాల్లోని వరి పంటను ఆయన మంగళవారం పరిశీలించారు. వరి పంటలో నాము, ఎర్ర నల్లి, ఆకు ముడత తెగుళ్ల నివారణకు పిచికారీ చేసుకోవాల్సిన మందులను వివరించారు. కుచ్చెళ్లపాడులో ఈ-క్రాప్ నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి చందోలు సునీత, సిబ్బంది వి.విజయ్, పి.దీప్తి రైతులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు అభ్యంతరాలపై విచారణ

రేపల్లె: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అడ్మినిస్ట్రేటివ్ అధికారి జాన్ పీటర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వేలో తొలగించిన ఓట్లపై అభ్యంతరాలను పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలిపారు. డబుల్ ఎంట్రీలు, మృతుల వివరాలను జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన సూరేపల్లి విద్యార్థిని



సూరేపల్లి(భట్టిప్రోలు): సూరేపల్లి వీపీ అండ్ జీఎస్ఎం హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సీహెచ్ మాధవి రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల వాలీబాల్ పోటీల్లో సత్తా చాటింది. ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ప్రాతినిధ్య వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస శర్మ తెలిపారు. కడప జిల్లాతో జరిగిన ఫైనల్స్‌లో గుంటూరు జట్టు రన్నర్‌గా నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం మాధవిని పీఈటీ జీవీఎస్ నాగేశ్వరరావును, హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు వేపూరి చలమయ్య, కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

జెడ్పీటీసీకి మంత్రి మేరుగ పరామర్శ



కొల్లూరు : అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పరామర్శించారు. మంగళవారం కొల్లూరులోని ఆయన గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఇటీవల అనారోగ్యం భారిన పడిన సుబ్బారావు చికిత్స పొంది ఇటీవలే ఇంటికి చేరుకున్నారు. మంత్రి వెంట వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూము నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, నాయకులు కూచిపూడి మోషే, అళ్లమూడి మధు పాల్గొన్నారు.

మానసిక ధృడత్వం కలిగి ఉండాలి

బాపట్ల: మానసికంగా ధృడత్వం ఉంటే శారీక ఉల్లాసం పెంపొందుతుందని డాక్టరు పి.సందీప్ పేర్కొన్నారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా స్థానిక ఏరియా వైద్యశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు సందీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.లీలాకృష్ణ మాట్లాడుతూ మానసిక స్థితి సరిగాలేకపోతే వారిన్ని చిన్నచూపు చూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో వై. భాస్కర్ గౌడ్, బండి రామమూర్తినాయుడు, డి. కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

రేపల్లె రూరల్: మండలంలోని పేటేరు గ్రామం 12వ వార్డు రజక కాలనీలో పంచాయతీ నిధులు రూ.3.80లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు మంగళవారం సచివాలయ సెక్రటరీ పుష్పకుమారి శంకుస్థాపన చేశారు. నాణ్యతా విలువలు పాటిస్తూ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జ్ కనపర్తి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రజక ఆత్మగౌరవ సభ గోడ ప్రతుల ఆవిష్కరణ

బాపట్ల అర్బన్: రజక ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని సమాజ్ వాది పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్లలోని అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, గోడ ప్రతుల్ని ఆవిష్కరించారు. నవంబరు 26న జరగనున్న సభ జరగనున్నట్లు తెలిపారు. బీసీ జనాభాలో అత్యధికంగా ఉన్న రజకులకు రాజకీయ ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఉత్తరప్రదేశ్ లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, మన రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులు, గౌడు అన్నలకు ఎలాగైతే 50 సంవత్సరాలు పింఛన్ ఇస్తున్నారో అలాగే రజకులు కూడా పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర నాయకులు మధు బుట్ట యాదవ్, రవి కిరణ్ యాదవ్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రజక సంఘాలు ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్, యువ న్యాయవాది అంగలకుదురు నటరాజ్, రజక యువజన నాయకులు ఉప్పల్ దీన్ని గోపీనాథ్, పులిగడ్డ శ్యామ్ కుమార్, చెంచుబాబు పాల్గొన్నారు.


గోడ పత్రుల్ని ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

పాఠశాలలకు వంట పాత్రల అందజేత

భట్టిప్రోలు: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి 11 రకాల వంట పాత్రలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు మంగళవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవోలు పులి లాజర్, నీలం దేవరాజ్ మాట్లాడుతూ భట్టిప్రోలు మండలంలో రూ.4.40 లక్షల విలువ కలిగిన వంట పాత్రలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, భట్టిప్రోలు టీఎంరావు హైస్కూల్ హెచ్‌ఎం చందలూరి రామకోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజి తదితరులు పాల్గొన్నారు.


హెచ్‌ఎం రామకోటేశ్వరరావుకు వంట పాత్రలు అందజేత

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

చెరుకుపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని మండల విద్యాశాఖ అధికారి టి.నవీన్ కుమార్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్, జిల్లా ఉపాధి కార్యలయం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంఈవో పాల్గొన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ కొలువు కోసమే ఎదురు చూడకుండా తమ సామర్థ్యాన్ని బట్టి ప్రవేటు కంపెనీలలో కూడా మంచి జీతాలు పొందవచ్చన్నారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఇ.తమ్మాజీ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకి ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్, హుందాయ్, సీఈటీఈసీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. 98మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. 23మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. సెలక్ట్ అయిన అభ్యర్థులకు ఎంఈవో నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషన్ హారిక సాగంధి, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ నాగవెంకట్, రవికిరణ్, బుల్లయ్య సొంటి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


ఉద్యోగానికి ఎంపికైన యువతికి నియామక పత్రం అందజేస్తున్న ఎంఈవో

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన ఐలవరం విద్యార్థులు

ఐలవరం(భట్టిప్రోలు): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వివిధ పోటీలలో భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటారు. సోమవారం కొమెరపూడి జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన యోగాసనాల పోటీలలో కె. సంపత్, సీహెచ్ దోలాపూర్ణ చంద్, ఎం.జితేంద్రనాథ్ మణికంఠలు రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్‌రావు మంగళవారం తెలిపారు. వీరు ఈ నెల 28, 29 తేదీలలో ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే స్కూల్ గేమ్స్ పోటీలలో భాగంగా జంపని, యడ్లపల్లి, అమృతలూరు, పెరవలి, ఐలవరం గ్రామాలలోని జెడ్పీ హైస్కూళ్లల్లో నిర్వహించిన కబడ్డీ, టెన్నికాయిట్, యోగా, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, త్రోబాల్, షటిల్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు, 8 మంది విద్యార్థినులు ఆయా విభాగాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని హెచ్‌ఎం మోహన్‌రావు పేర్కొన్నారు.. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, ప్రతిభ చూపిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో హెచ్‌ఎం,ఉపాధ్యాయులు

ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకం

బాపట్ల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ

భట్టిప్రోలు: ప్రకృతి సిద్ధంగా అందుబాటులో ఉన్న వివిధ రకాల ఆకులు, కషాయాలతో పంటలను ఆశించే చీడ పీడలను నివారించవచ్చనని బాపట్ల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రాజెక్ట్ క్యాడర్, వీవోఏలు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. వివిధ రకాల కషాయాలు, పంటకు బలాన్ని అందించే అమృతాల తయారీ, పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణా మార్గాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే ఎ గ్రేడ్, ఎటీఎం, డీపీఎం మోడల్స్ గురించి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో డీఎల్ఎంపీ మోహన్, ఎస్ఎఫ్ఏలు, ఎంటీలు, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు, వీవోఏలు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఇంటర్నల్ కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీపీఎం వాణిశ్రీ

విద్యుత్ వినియోగదారులకు త్వరలో స్మార్ట్ మీటర్లు

విద్యుత్‌శాఖ ఎస్‌ఈ మురళీకృష్ణ యాదవ్

రేపల్లె రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో విద్యుత్ వినియోగదారులకు సౌకర్యార్థం త్వరలో స్మార్ట్ మీటర్‌లను అందజేస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యుత్‌శాఖ ఎస్‌ఈ ఆకుల మురళీ కృష్ణ యాదవ్ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఇసుకపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయానికి మంగళవారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో వినియోగదారులకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. మీటర్ల ఏర్పాటుతో కలిగే లాభాలపై విద్యుత్ శాఖ రెవెన్యూ అధికారులకు త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారు వినియోగదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్ ఫార్మర్‌లు, ఫీడర్లను తొలగించి ఆర్‌డీఎస్ఎస్ పథకంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని, త్వరితగతిన పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీలలో వినియోగదారులకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలను అమర్చటంతో పాటు కోరిన వెంటనే మీటర్లను అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సిబ్బందితో చర్చించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఈ భాస్కరరావు, ఏఈ ఏడుకొండలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ ఎస్‌ఈ మురళీకృష్ణ యాదవ్

పేదల ఆరోగ్యమే జగనన్న సురక్ష ధ్యేయం

ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్లటౌన్: పేదల ఆరోగ్యమే జగనన్న సురక్ష ధ్యేయమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదల అభ్యున్నతికోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషిచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనునిత్యం పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించినట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు వైద్య శిబిరాల ద్వారా 26 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ,మెరుగైన వైద్యసేవలు అందించారన్నారు. లక్ష మందికి పైగా వివిధ రకాల టెస్టులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఇప్పటికి నియోజకవర్గంలో 80 వేల గృహాల్లో ఆరోగ్య సిబ్బంది సర్వే చేశారని ఎమ్మెల్యే తెలిపారు.

బాపట్లను టెంపుల్ టౌన్‌గా అభివృద్ధి చేస్తాం..

బాపట్ల పట్టణాన్ని టెంపుల్ టౌన్‌గా అభివృద్ధి చేయడంలో భాగంగా ఇప్పటికే సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవాలయాన్ని నూతన హంగులతో తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఆలయం అభివృద్ధికి కోటి రూపాయలు, పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కోటి రూపాయలు, పేరం గరుడాచలం తూర్పు సత్రం అభివృద్ధికి రూ. 1.40 కోట్లు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. వీటితోపాటు నియోజకవర్గంలోని అల్లూరు లక్ష్మీ నరసింహస్వామి సీబీజెడ్ చర్చి, పెద్ద మసీదులను కూడా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. దేవాలయాల అభివృద్ధి నిధులు మంజూరుచేసిన దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, పార్టీ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, జోగి రాజా, నర్రావుల వెంకట్రావు, చల్లా రామయ్య పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకులకు గాయాలు

చెరుకుపల్లి: లారీ ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని గూడవల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం నడింపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. చెరుకుపల్లి నుంచి నడంపల్లి చందోలు వారిపాలెం వెళుతుండగా గూడవల్లి ఎంఎస్ఎం హైస్కూలు వద్ద రోడ్డు పక్కకు బైకు తిప్పుతుండగా భట్టిప్రోలు వైపు నుంచి చెరుకుపల్లి వైపు వస్తున్న కాంక్రీట్ మిక్సర్ లారీ ఢీ కొట్టటంతో కింద పడి యువకుల కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఇద్దరిని వెంటనే దగ్గరలోని ప్రవేటు వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

విద్యుత్ శాఖ ఆకస్మిక దాడులు

126 మందిపై కేసులు నమోదు
రూ.3.50 లక్షల అపరాధ రుసుం వసూలు



బాపట్ల: బాపట్ల డివిజన్‌లో విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం విద్యుత్ దాడులు చేపట్టారు. ఈఈ కేవీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో 37 బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. 126 మంది అదనపు లోడు ఉపయోగించుకోగా.. వారిపై కేసులు మోదు చేశారు. ఆపరాధ రుసుం కింద రూ.3.5లక్షలు వసూలు చేశామని ఈఈ కేవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటీ ఈఈ మల్లికార్జునరావు, ఆపరేషన్ ఈఈ జి.అంజనేయులు, డిప్యూటీ ఈఈ బి.హరిప్రసాద్, ఏఈ పెరుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు: పల్లెకోన ఫీడర్ ఏరియాలోని వేమవరం, సూరేపల్లి, కోనేటిపురం, తాతావారిపాలెం, పడమటిపాలెం, పల్లెకోన, రాచూరు, అళ్లమూడిలలో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఏఈ ఏడుకొండలు మంగళవారం తెలిపారు.